విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ... అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...

8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



రిపోర్టర్లు కావలెను

పాఠకుల గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, ఖమ్మం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ, నిర్మల్, నారాయణపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి, హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 106 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 4 డిసెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00






### తెలంగాణ రైజింగ్‌కు

# ప్రధాని మోడీకి ఆహ్వానం

- రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్
- భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్
- దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 : దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్–బెంగళూరు –చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగా ణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్

2 లో

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

- ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసాం
- హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు
- తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- సమర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోండి
- హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

సిద్దిపేట, డిసెంబరు 3 : రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఇచ్చిన హామీ

2 లో

# ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

- విద్యార్థుల అందోళన కనువిప్పు కావాలి
- సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 3 : మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూలా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడై పోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలన లో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ

2 లో

### రాహుల్‌ను విమర్శించే స్థాయి

# కెటిఆర్‌కు లేదు

- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, డిసెంబర్ 3 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టనని జగ్గారెడ్డి అన్నారు.

# పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

- తెలంగాణకు ఏనాడూ మద్దతు ఇవ్వని పవన్
- మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 3 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు. ఎల్బీనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండి పడ్డారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైందని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం

2 లో

# మూగ బాలుడిపై కుక్కల దాడి

- మెరుగైన వైద్యం అందించాలని రేవంత్ ఆదేశం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 3 : హయత్‌నగర్‌లో మూగ బాలుడు ప్రేమ్ చంద్‌పై వీధి కుక్కలు దాడి చేసిన ఘటనపై ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయంలోని అధికారులతో ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బాలుడి పరిస్థితిపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో గాయపడిన బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వారిని అదేశించారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అతడికి అవసరమైన తక్షణ సాయం అందించాలని సూచించారు. స్వయంగా బాలుడిని పరామర్శిం

2 లో

### రియల్ వ్యాపారులకు అనుకూలంగా

# హిల్ట్ పాలసీ

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



(ఆకాంక్ష న్యూస్)


న్యూఢిల్లీ,డిసెంబర్ 3 : క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు

2 లో

### భూదార్ కార్డులపై

# ప్రభుత్వం కీలక నిర్ణయం

- భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం
- ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 3 : భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు

2 లో

# హిందూదేవుళ్లపై రేవంత్ వ్యాఖ్యలు

- గాంధీభవన్ ముట్టడికి బిజెపి యత్నం
- అడ్డుకున్న పోలీసులు..స్వల్ప ఉద్రిక్తత

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, డిసెంబర్3 : నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాయి. నాంపల్లిలోని గాంధీ భవన్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ర్యాలీగా బయలుదేరిన బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు గాంధీ భవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2 లో

# మహానగరంగా ఇక హైదరాబాద్

- జిహెచ్‌ఎంసిలో 27 మున్సిపాటలిటీల విలీనం
- మున్సిపల్ రికార్డులను స్వాధీనం
- సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు
- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబరు 3 :గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం పక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు

2 లో

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

మొదటిపేజీ తరువాయి

మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళు_న్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాద్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు.

కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలస్వతం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ఎలా ఉందో?.. బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలి. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనే. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని చేసి చూపించింది మన ప్రభుత్వమే. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టాం. రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయి. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ం÷ుఅ ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖిం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్- కొత్తపల్లి ప్యాకేజీ-1లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్-అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, శ్రీధర్‌బాబు తదితరులు సభలో పాల్గొన్నారు..

## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి



రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండి పడ్డారు. పార్టీలో అంతర్గతం గా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్ఆర్ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

## ఢిల్లీ మున్సిపల్ ఉప ఎన్నికల్లో బిజెపి సత్తా

### - 12 స్థానాల్లో 7 గెలుపు..ఆప్‌కు 3 సీట్లు
### - కాంగ్రెస్, ఫార్వర్డ్ బ్లాక్‌కు చెరో సీటు

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ,డిసెంబరు3 (ఆర్ఎన్ఎ): ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పైచేయి సాధించింది. 12 స్థానాల్లో 7 స్థానాలు గెలుచుకుంది. ఫిబ్రవరి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన గెలుపును పదిలం చేసుకుంది. దశాబ్దానికి పైగా అధికారంలో కొనసాగి పది నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ 3 సీట్లు గెలుచుకుని రెండో స్థానానికి పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ ఒక సీటును దక్కించుకోగా, మరో సీటును ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఎంసీడీ ఉప ఎన్నికల్లో బీజేపీ ఏడు సీట్లు దక్కించుకున్నప్పటికీ మొత్తం 12 సీట్లలో ఇంతకుముందు 9 సీట్లు బీజేపీవే. ఇప్పుడు కోల్పోయిన రెండు సీట్లలో ఒక సీటు కాంగ్రెస్, మరొకటి ఏఐఎఫ్‌బీ చేజిక్కించుకున్నాయి. 2022లో జరిగిన పూర్తిస్థాయి ఎన్నికల్లో ఆప్ గెలుచుకున్న చాందినీచౌక్‌ను ఇప్పుడు బీజేపీకి చెందిన సుమన్ గుప్తా గెలుచుకోవడం ఆ పార్టీకి సానుకూల పరిణామం. 2022లో గెలుచుకున్న నరైన వార్డును తిరిగి ఆప్ నిలబెట్టుకుంది. బీజేపీ రెండు సీట్లు కోల్పోయినప్పటికీ ఎంసీడీలో ఆ పార్టీ ఆధిపత్యానికి ఢోకా లేదనే చెప్పాలి. మొత్తం 250 సీట్లలో బీజేపీకి ప్రస్తుతం 122 సీట్లు ఉండగా, ఆప్ 102 స్థానాలు కలిగి ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత ఎంసీడీ ఉప ఎన్నికలు రావడంతో ముఖ్యమంత్రి రేఖాగుప్తాకు ఇది పరీక్షగా అందరూ భావించారు. అయితే ఆమె సునాయాసంగా పరీక్షలో నెగ్గారు. ఆప్ ఢిల్లీ యూనిట్ బాధ్యతలు తీసుకున్న సౌరభ్ భరద్వాజ్‌కు కూడా ఇది తొలి ఎన్నికలే అయినప్పటికీ ఆయన కూడా ఎలాంటి సీటు కోల్పోకుండా ఎన్నికలను గట్టెక్కించారని చెప్పవచ్చు. గ్రేటర్ కైలాశ్, షాలిమార్ బాగ్ బి, అశోక్ విహార్, చాందినీ చౌక్, చాందినీ మహల్, డిచావున్ కలాన్, నరైన, సంగమ్ విహార్ ఏ, దక్షిణ్ పురి, ముండ్కా, వినోద్ నగర్, ద్వారకా బి వార్డుల్లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. వార్డు కౌన్సిలర్లు అసెంబ్లీకి ఎన్నిక కావడంతో 11 వార్డులకు ఖాళీలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ సంగమ్ విహార్-ఏలో మాత్రమే గెలిచింది. ఆ పార్టీ అభ్యర్థి సురేష్ చౌదరికి 12,766 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థికి 3,628 ఓట్లు వచ్చాయి. చాందినీ మహల్ వార్డును ఎఐఎఫ్‌బీ అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్ గెలుచుకున్నారు.

## ఢిల్లీ వెళ్లిన డిప్యూటి సిఎం డికె

### నాయకత్వ మార్పుపై మళ్లీ ఊహాగానాలు

బెంగళూరు, డిసెంబరు 3 : కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు వ్యవహారంపై ముందుగా కలిసి చర్చించుకోండంటూ కాంగ్రెస్ అధిష్ఠానం సూచించడంతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల పరస్పరం బ్రేక్‌ఫాస్ట్ ఆతిథ్యం ఇచ్చిపుచ్చుకోవడం జరిగాయి. ఇరువురు నేతలూ మీడియా ముందుకు వచ్చి తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు బయలుదేరడం ఆసక్తికరమైంది. అయితే ఇదెలాంటి రాజకీయ పర్యటన కాదని బెంగళూరులో మీడియాకు డీకే తెలిపారు. ఢిల్లీలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరవుతున్నాననీ, రెండు మీటింగ్‌లు కూడా ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. 'ఓట్ చోరీ'పై ఈనెల 14న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న ర్యాలీ ఏర్పాట్లను కూడా తాను చూసుకోవాల్సి ఉందని చెప్పారు. కాగా సీఎం సిద్దారామయ్యతో పాల్గొనాల్సిన ఒక కార్యక్రమం కోసం ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ఉదయం మంగళూరు వచ్చారు. కేపీసీసీ అధ్యక్షుడు డీకే మద్దతుదారులు ఈ సందర్భంగా 'డీకే-డీకే' అంటూ నినాదాలు చేశారు. దీనిపై డీకేను మీడియా ప్రశ్నించినప్పుడు, కొందరు మోదీ-మోదీ అంటూ నినాదాలు చేస్తారని, మరికొందరు డీకే-డీకే అని, ఇంకొందరు రాహుల్-రాహుల్ అని, సిద్ధు-సిద్ధు అని నినాదాలు చేస్తుంటారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. జనం తమ ప్రేమాభిమానాలను చాటుకోవడం సహజమేనని తెలిపారు. మంగళూరులో కేసీ వేణుగోపాల్‌తో కలిసి ఒక కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధరామయ్య సైతం.. అధిష్ఠానం పిలిస్తే ఢిల్లీకి వెళ్తానని చెప్పారు.

## హిందూదేవుళ్లపై రేవంత్ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ నేతలు బుధవారం స్పందిస్తూ..నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పే వరకు తాము పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు సైతం సమాయత్తమవుతున్నట్లు సమాచారం. గాంధీ భవన్ వద్ద పోలీసులను భారీగా మోహరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల్లో ఎటువంటి తప్పు లేదని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. నేతల మధ్య ఏమైనా మనస్పర్థలు ఉంటే వాటిని అధిగమించి.. అందరిని కలుపుకుని పోవాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను ఉదాహరించారని చెప్పారు. అంతేకాని హిందూ దేవుళ్లను కించపరిచే ఉద్దేశ్యం సీఎం రేవంత్ రెడ్డికి ఎట్టి పరిస్థితుల్లో లేదని పార్టీ సీనియర్ నేతలు స్పష్టం చేస్తున్నారు. అదీకాక రేవంత్ రెడ్డి పాలనపై విమర్శించేందుకు బీజేపీ నేతలకు ఏ అంశం దొరకలేదని చెప్పారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వారు ఆక్షేపిస్తున్నారని చెప్పారు.

## సభా హక్కుల ఉల్లంఘన ఇస్తే గట్టిగా జవాబిస్తా

### - కుక్క వ్యవహారంపై రేణుకా చౌదరి ఘాటు స్పందన

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ ఎంపీ రేణుకా చౌదరి తన కారులో ఒక కుక్కను తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి రావడం ఇటీవల సంచలనమైంది. ఎంపీలకు కల్పించిన హక్కులకు ఇది విరుద్ధమని బీజేపీ దీనిపై మండిపడగా, ఆమెపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టనున్నారనే ప్రచారం జరిగింది. దీనిపై పార్లమెంటు వెలుపల ఆమెను మీడియా బుధవారంనాడు ప్రశ్నించినప్పుడు ఆమె 'బౌ బౌ' అంటూ రియాక్షన్ ఇచ్చారు. 'ఇంతకంటే ఏమి చెప్పాలి? తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చూద్దాం. సమస్య ఏముంది? అది వచ్చినప్పుడు గట్టి సమాధానమిస్తాను' అని చెప్పారు. పార్లమెంటు సమావేశాల రేణుకా చౌదరి కారులో ఒక శునకాన్ని తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి వచ్చారు. వెంటనే భద్రతా సిబ్బంది ఆ కుక్కను వెనక్కి పంపేశారు. తాను రోడ్డుపై వస్తున్నప్పుడు రెండు వాహనాలు ఢీకొని మధ్యలో కుక్కపిల్ల కనిపించిందని, అది గాయపడి ఉంటుందని భావించి కారులో తీసుకువచ్చానని, ఇక్కడకు వచ్చిన వెంటనే ఆ కుక్కను తన ఇంటికి పంపించేశానని చెప్పారు. ఇందులో సమస్య ఏముందని ప్రశ్నించారు. రేణుకా చౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టడంతో ఆమె తిరిగి స్పందించారు. కాలుష్యంతో జనం చనిపోతున్నారు. దానిపై ఎవరికీ ఎలాంటి బాధ లేదు. బీఎల్ఓలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయి. అయినా వాళ్లకు ఎలాంటి పట్టింపూ లేదు. కార్మిక చట్టాలు రుద్దుతున్నారు. సంచార్ సాథీ యాప్ బలవంతంగా మనపై రుద్దుతున్నారు. కానీ రేణుకా చౌదరి కుక్క అందరికీ ఆందోళనకరమైన విషయంగా కనిపిస్తోంది. ఇంతకంటే ఏమి చెప్పాలి? మూగజీవాలను నేను ప్రేమిస్తూనే ఉంటాను' అని అన్నారు. పార్లమెంటు ఆవరణలోకి కుక్కలు రాకూడదనే నిషేధం ఏదీ లేదని, అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ఒకసారి ఎద్దులబండిపై వచ్చారని గుర్తుచేశారు.

## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

మొదటిపేజీ తరువాయి

ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామికవేత్తలకు లబ్ది చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

## ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

మొదటిపేజీ తరువాయి

నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

## భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి వెబ్ సైట్ తో బీఆర్ఎస్ రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు.ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు. 490మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్ప కూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని నేను పార్లమెంట్‌లో కూడా మాట్లాడాను. పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు. పక్కోనిది గుంజుకోవాలనుకునే వాళ్లం కాదు. మేము బాగుండాలని కోరుకుంటాం కానీ, పక్కోడు చెడిపోవాలని అనుకోం. అలా అనుకొని ఉంటే తెలంగాణ ఉద్యమ స్వరూపం వేరేలా ఉండేది. మా బిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారే తప్ప, ఒక్క పరాయి రాష్ట్రం వారి మీద కూడా చేయి ఎత్తలేదఅని కవిత వివరించారు. ఆనాడు సినిమా నటుడిగా మాట్లాడారు కానీ, ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అని, ఆయన మాటలు ఆంధ్రా ప్రజలకు ఆపాదిస్తారని కవిత హెచ్చరించారు. కనుక పవన్ కళ్యాణ్ జాగ్రత్తగా ఆలోచన చేసి మాట్లాడాలని ఆమె సూచించారు.

## మహానగరంగా ఇక హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్-1955లో వచ్చిన తాజా ఆర్డినెన్స్‌ల ఆధారంగా విస్తరణకు అనుమతి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి నుంచి మొత్తం తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ జీహెచ్ఎంసీ పరిధిలో భాగం కానుంది. ఈ మేరకు కోర్ అర్బన్ రీజియన్ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. జీహెచ్ఎంసీని ఇప్పుడు రాష్ట్రంలోనే అతిపెద్ద అర్బన్ అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వ సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితా విడుదల చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మూగ బాలుడిపై కుక్కల దాడి

మొదటిపేజీ తరువాయి

చటంతో పాటు, ఆ కుటుంబాన్ని కూడా కలిసి.. వారి బాగోగులు పరిశీలించి, ప్రభుత్వ పరంగా వారిని ఆదుకోవాలని కమిషనర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో జరిగిన సంఘటనలు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని. . తక్షణం వీధి కుక్కల దాడుల కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.హయత్‌నగర్ షిర్డీ నగర్‌లో బి తిరుపతి, చంద్రకళ దంపతులు నివసిస్తున్నారు. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌గా తిరపతి పని చేస్తున్నాడు. అతడి భార్య చంద్రకళ కూలీ పని చేస్తుంది. వీరికి ప్రేమ్‌చంద్ (8) కుమారుడు ఉన్నాడు. అతడికి మాటల రావు. మంగళవారం ఉదయం ప్రేమ్ చంద్.. తన ఇంటి సమీపంలోని కిరాణ దుకాణానికి వెళ్తున్నాడు. కుక్కల గుంపు అతడిపై మూకుమ్మడిగా దాడి చేశాయి. శీతాకాలం కావడంతో అతడు స్వెటర్ ధరించాడు. స్వెటర్‌ను నోటితో కరిచి అతడిని కొంత దూరం లాక్కెళ్లాయి. ప్రేమ్ చంద్ మూగవాడు కావడంతో కేకలు వేయలేక నిస్సహాయంగా ఉండిపోయాడు. స్థానికులు వెంటనే స్పందించి.. రాళ్లు విసిరి కుక్కలను తరిమికొట్టారు. ఈ ఘటనలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి.. 108 అంబులెన్స్‌కు కాల్ చేశారు. వాహనంలో అతడిని ఫీవర్ ఆసుపత్రికి తరలించారు. బాలుడికి మెరుగైన వైద్య చికిత్స కోసం నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. బాలుడి చెవకి వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆ బాలుడిని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు అతడి తల్లిదండ్రులు వెల్లడించారు. ఈ సంఘటనపై పత్రికలో వార్త కథనాలు వెలువడడంతో సీఎం రేవంత్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

## వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

మొదటిపేజీ తరువాయి

గాయపడ్డారు.మృతులను సిద్దేశీజాయ్ (18), సాదిక్ (16), శశి (12)గా గుర్తించారు. చంద్రుగొండ నుంచి సత్తుపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఇక మహబూబాబాద్ జిల్లాలో లారీని ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రైల్వే డిపార్ట్‌మెంట్‌లో జేఈఈగా పనిచేస్తున్న భగవత్ అనే వ్యక్తి లారీని వెనుక నుంచి ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచార మిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేపట్టారు.

## కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో బాంబు కలకలం

మొదటిపేజీ తరువాయి

పేలుడు సంభవించింది. కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. ఈ బాంబు పేలుడుతో రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికులు పరుగులు తీశారు. స్థానికుల సమాచారంతో.. కొత్తగూడెం 3వ పట్టణ పోలీసులు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంకా ఏమైనా బాంబులు ఉన్నాయా అంటూ పోలీస్ జాగిలాలతో రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. రైల్వే స్టేషన్‌లో ఆగంతకుడు ఎటువైపు నుంచి వచ్చాడు. ఎటువెళ్లాడనే కోణంలో పోలీసులు పరిశీలిస్తున్నారు.

# నేడు మంథని శ్రీ శిరిడి సాయి ఆలయంలో మహా పుష్పాభిషేకం



మంథనిరూరల్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంథని పట్టణంలోని తమ్మ చెరువు కట్ట వీధిలో వెలసిన శ్రీ శిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం నాడు మహా పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో జరిగే ఈమహోత్సవానికి ఈసారి ప్రత్యేక శోభ కలగనుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం కాగడ హారతితో ప్రార్థన కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, అనంతరం ఉదయం 9:30 గంటలకు మహా పుష్పాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ వెల్లడించింది. వేలాది పూలతో సాయి బాబాను అలంకరించే ఈ ప్రత్యేక సేవలో పాల్గొనే అవకాశం భక్తులకు ఎప్పుడూ లభించదని, ఈ దివ్యసేవలో పాల్గొనేవారికి సాయి బాబా కృప ప్రసాదిస్తారని నిర్వాహకులు వివరించారు.శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి పుణ్య సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కూడా వారు పేర్కొన్నారు. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి స్వామి దత్తాత్రేయ%-%సాయి బాబా ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# మంథనిలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



మంథని. డిసెంబర్ 03(ఆకాంక్ష) : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను మంథని మండలం భవిత కేంద్రంలో మంథని మండల విద్యాధికారి లక్ష్మి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, విద్యార్థుల పోషకులకు వివిధ రకాల డిజేబులిటీస్ గురించి అవగాహన కల్పించారు. ఉన్నత స్థానాలలో ఉన్న దివ్యాంగ ప్రముఖుల గురించి వివరించి సమాజంలో దివ్యాంగులను సమానంగా చూడాలని వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలని వారు వివిధ రంగాలలో అభివృద్ధి చెందుటకు సహాయం చేయాలని మండల విద్యాధికారి లక్ష్మీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యంగ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ శంకర్, విలీన విద్యా బోధకులు శ్రీనివాస్, సురేష్,సౌజన్య, దివ్యంగ విద్యార్థుల పోషకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో తృతీయ స్థానం...




పెద్దపల్లిటౌన్,డిసెంబర్ 03(ఆకాంక్ష) : రాష్ట్రస్థాయి ఉమెన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు తృతీయ స్థానం సాధించింది. హైదరాబాదులోని మోహినాబాద్ ఫైర్ఫాక్స్ స్పోర్ట్స్ రిసార్ట్ లో నవంబర్ 28,29,30 తేదీల్లో నిర్వహించిన 12 వ తెలంగాణ రాష్ట్రస్థాయి,ఇంటర్ డిస్ట్రిక్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ చాటిన పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు వివిధ జట్ల పై విజయం సాధించి సెమీఫైనల్ లో హైదరాబాద్ తో తలపడి ఓడిపోయి తృతీయ స్థానంలో నిలిచింది. విజయం సాధించిన జట్టును పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు పల్ల సురేష్,దాసరి రమేష్,ఎస్కే ఇక్బాల్, ప్రణయ్, తిరుపతి లు అభినందించారు.

# సర్పంచ్, వార్డు నామినేషన్ల సందడి

నాగర్ కర్నూల్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ మండలంలో పంచాయతీ ఎన్నికల హోరాహోరీ రంగు ఎగురేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే గ్రామాలు రాజకీయం మోజుతో మునిగితేలుతున్నాయి. నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థుల అనుచరులు, సమర్థకులతో నామినేషన్ కేంద్రాలు జనసంద్రంగా మారాయి. ప్రతి గ్రామంలో అభ్యర్థుల ప్రచారం, వర్గాల కదలికలు, స్థానిక అభిప్రాయాలు ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.మండలంలోని మొత్తం 18 గ్రామ పంచాయతీలలో ఈసారి పోటీ మరింత వేడెక్కింది. పంచాయతీ రాజ్ వ్యవస్థలో కీలక బాధ్యతగల సర్పంచ్ పదవికి ఆసక్తి మరింత పెరగడంతో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. ఒక్కో గ్రామంలో స్థానిక పోటీదారులు, యువ నాయకులు, మహిళలు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో నిలిచారు.మొత్తం 18 గ్రామ పంచాయతీలకు గాను 131 మంది సర్పంచ్ అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఒక గ్రామంలో ఇద్దరు%-%ముగ్గురు మాత్రమే పోటీ చేసే పరిస్థితులు కనిపించిన గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోటీ విపరీతంగా పెరగడం చర్చనీయాంశంగా మారింది. పలు గ్రామాల్లో ఒకే స్థానానికి 8%-%10 మంది అభ్యర్థులు పోటీ చేయడం ప్రత్యేకత. గ్రామస్థాయి నాయకత్వం, అభివృద్ధి కార్యకలాపాలు, స్థానిక సమస్యల పరిష్కారం, గత సర్పంచ్ పాలనపై ప్రజలు మాట్లాడుకుంటున్నారు.ఇదే విధంగా మండలంలోని 178 వార్డులకు గాను మొత్తం 453 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. చిన్న చిన్న వార్డులకే కూడా బహుళ అభ్యర్థులు బరిలో దిగడంతో ఎన్నికల హవా మరింత ఘనత సంతరించుకుంది. పలుచోట్ల కుటుంబ సభ్యులే పరస్పరం పోటీకి దిగిన సందర్భాలు కూడా వెలుగులోకి వచ్చాయి. రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న వారితో పాటు గ్రామాల్లో తాజాగా వెలుగులోకి వచ్చిన యువ నేతల పోటీ గ్రామ రాజకీయాలను మరింత ఉత్కంఠభరితంగా మార్చింది.నామినేషన్ కేంద్రాల్లో ఉదయం మొదలైన రద్దీ సాయంత్రం వరకు కొనసాగింది. అభ్యర్థులు అనుచరుల గుంపులతో, వాహనాల ర్యాలీలతో, డప్పులతో, నినాదాలతో నామినేషన్ కేంద్రాలకు రావడంతో ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలో నిమగ్నమయ్యారు. ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో జనసందోహం కనిపించింది. ఎవరికి ఎంత మద్దతు ఉన్నదనే చర్చలు ప్రతిచోటా వినిపించాయి. గ్రామాల్లో గత మూడేళ్లలో జరిగిన అభివృద్ధి, సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, స్థానిక వర్గాల మధ్య ఉన్న విభేదాలు ఈ ఎన్నికలకు కీలకం కానున్నాయి. పలు గ్రామాల్లో అభ్యర్థుల ఎంపికపై పార్టీల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీని వల్ల తిరుగుబాటు అభ్యర్థులు కూడా భారీగా బరిలోకి దిగినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ అనంతరం పరిశీలన ప్రక్రియపై అధికారులు కఠినంగా వ్యవహరించనున్నారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రచారం వేగం మరింత పెరగనుంది. గ్రామాల్లో ప్రతి ఇంటి వద్ద ప్రచారం ప్రారంభమైందే కాకుండా అభ్యర్థుల బలం, బలహీనతలపై సమీకరణలు వేగంగా మారుతున్నాయి.స్థానిక ప్రజలు మాత్రం ఈసారి తమ గ్రామ అభివృద్ధికి కృషి చేసే, అందుబాటులో ఉండే, గ్రామ సమస్యలను పరిష్కరించే నాయకుడే గెలవాలని అభిప్రాయపడుతున్నారు. పంచాయతీ ఎన్నికలలో ఇలాంటి భారీ నామినేషన్లు నమోదవడం నాగర్ కర్నూల్ మండల రాజకీయ చరిత్రలో మరోసారి హీట్ పెంచింది.మొత్తం మీద, నాగర్ కర్నూల్ మండలం ఈసారి పంచాయతీ ఎన్నికల జోష్తో నిండిపోయింది. నామినేషన్లతో మొదలైన ఈ హోరాహోరీ ఇక ఓటింగ్ వరకు కొనసాగనుంది. గ్రామాల్లో జరుగుతున్న ఈ రాజకీయ కదలికలు జనాభిప్రాయంతో కలిసి తుది ఫలితాలను ఆసక్తికరంగా మార్చనున్నాయి.

# ఘనంగా శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి కార్యక్రమం



నాగర్కర్నూల్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : నాగర్కర్నూల్ పట్టణంలో తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతిని విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో స్మరించుకున్నారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చారీల సంఘ సభ్యులు, విశ్వబ్రాహ్మణులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయం అంబేద్కర్ చౌరస్తా వద్ద సభ్యుల రాకతో ప్రాంతం ప్రత్యేక చైతన్యాన్ని సంతరించుకుంది. అమరవీరుడు శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ కోసం తన ప్రాణాలు అర్పించిన చారి త్యాగం రాష్ట్ర పోరాట చరిత్రలో చిరస్మరణీయమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం మలిదశలో ప్రజల్లో జ్వాలలు రగిలించిన మొదటి అమరవీరుడు శ్రీకాంత్ చారి ఆయన త్యాగమే ప్రజలలో తిరుగుబాటు స్ఫూర్తిని నింపి ఉద్యమాన్ని కొత్త దిశగా నడిపిందని సంఘ సభ్యులు భావోద్వేగంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో ప్రముఖంగా పాల్గొన్న చారీల సంఘ సభ్యులు జెపి చారి, పాండు చారి, మన్యం చారి, ప్రతాప్ చారి, అరవింద్ చారి, కేశవా చారి, ప్రసాద్ చారి, సుగుణా చారి, వీర సత్యం చారి, కపిలవాయి శ్రీను, గోపి చారి, వేణు చారి, నరేందర్ చారి, రాజు చారి, విష్ణు చారి తదితరులు సభ్యులు మాట్లాడుతూ... నవతెలంగాణ నిర్మాణంలో అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. వారి త్యాగాల వల్లే మనకు రాష్ట్రం లభించింది. వర్ధంతిరోజున ప్రతి ఒక్కరూ వారి త్యాగాలను స్మరించుకోవాలి, తరాలకి తెలియజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపే విధంగా నినాదాలు వినిపించాయి. యువతరం తెలంగాణ ఏర్పాట్లో జరిగిన పోరాటాల గురించి తెలుసుకొని స్ఫూర్తి పొందాలని సభ్యులు పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలను నెరవేర్చడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొనాలని, సమాజ నిర్మాణంలో సేవ భావనతో ముందుకు రావాలని విశ్వబ్రాహ్మణ సంఘం ఈ సందర్భంగా తెలియజేసింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా సభ్యులు మంత్రి, ప్రజాప్రతినిధులు, జిల్లా పరిపాలన అధికారులు ప్రతి సంవత్సరం ఈ వర్ధంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలంటూ అభ్యర్థించారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

సూర్యాపేట, డిసెంబర్ 03 : కోదాడ పట్టణంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని కోదాడకు సమీపంలోని అశోక్నగర్లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు శనగల జగన్మోహన్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతోమంది అనాథ పిల్లలు, దివ్యాంగులను చేర దీసి వారిలో ఆత్మస్థైర్యం నింపి ఆశ్రయం కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం సహకారం అందిస్తే మరింత మందికి ఆశ్రయం కల్పించి ఆదు కుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఉద్యమకారులు

**- అమరుల తగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం...**

**- తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి**

పెద్దపల్లిటౌన్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఫోటోకి పూలమాల వేసి , కొవత్తులతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ లు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసిందని అన్నారు. తెలంగాణ ఉద్యమం అనగానే మొదట గుర్తుకొచ్చేది అమరుల త్యాగం అని ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా ఈ తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ,తమ ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం చేసిన చరిత్ర ఈ తెలంగాణ గడ్డది అని కొనియాడారు.గౌరవ ముఖ్యమంత్రి అరి రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులను గుర్తించి , ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అని విధాల ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్బెడ చంద్రకళ ,గోగుల రాజిరెడ్డి, డా.మంద భాస్కర్ యాదవ్ , తాడూరి శ్రీమన్ , దామ సదయ్య , సిలివేరి సుధాకర్ ,బోర్ల ధనంజయ్, టీట్ల మల్లేశం , ములుగురి నర్సయ్య ,చంటి నరసక్క , ఎండి ఖతిజ , గద్దం లక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత బంగారయ్య బిఆర్ఎస్లో చేరిక...



నాగర్కర్నూల్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : నాగర్కర్నూల్ జిల్లా, తిమ్మాజిపేట మండలం, బావాజీపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ బీజేపీ పార్టీ నాయకుడు పాపగారి బంగారయ్య బిఆర్ఎస్ పార్టీలో అధికారికంగా చేరారు. తమ గ్రామంలో, మండలంలో రాజకీయంగా విశేష ప్రభావం చూపుతున్న బంగారయ్య చేరికతో స్థానిక రాజకీయ వాతావరణం కొత్త మలుపు తిరిగినట్లైంది. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి బంగారయ్యకు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్లోకి ఆహ్వానించారు.బావాజీపల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు భారీగా హాజరయ్యారు. బంగారయ్య మాట్లాడుతూ..గత కొన్నేళ్లుగా ప్రజల కోసం పనిచేయాలని ఎంత ప్రయత్నించినా బీజేపీలో నా సేవలకు సరైన గౌరవం దక్కలేదు. ప్రజా సమస్యలను పరిష్కరించాలంటే ప్రజలకు దగ్గరగా ఉండే, స్పందించే నాయకత్వం అవసరం. అందుకే ప్రజల అభిమానం, అభ్యర్థన మేరకు బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బంగారయ్య చేరికపై హర్షం వ్యక్తం చేశారు. బావాజీపల్లిలోని యువత, రైతులు, మహిళా సంఘాలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని బంగారయ్యకు మద్దతు తెలిపారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## - డీజేఎఫ్‌డబ్ల్యూ డిమాండ్



మంథని,డిసెంబర్ 03(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వర్కింగ్ (డీజేఎఫ్ డబ్ల్యూ) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా పరిపాలన అధికారి బండి ప్రకాశ్‌కు వినతి పత్రం అందజేస్తూ డీజేఎఫ్ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు కన్నూరి రాజు ఈ విషయాన్ని స్పష్టంగా వెల్లడించారు. జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూపెద్దపల్లి జిల్లాలో వివిధ పత్రికలు, ఛానెల్‌లలో ఏండ్ల తరబడి సేవలు అందిస్తున్న జర్నలిస్టులలో చాలా మంది పేద కుటుంబాలకు చెందినవారని, సొంత ఇళ్లు లేక అద్దెకు ఉంటూ భారీ ఆర్థిక భారంతో తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి ప్రాథమిక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదనడం విచారకరం అని పేర్కొన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోక పోవడంతో మూల్యం చెల్లించుకుందని, ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడవకూడదని హెచ్చరించారు. అధికారంలోకి రాకముందే కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని, ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేస్తూ,ఆ హామీలను అమలు చేసే సమయం ఇదేనన్నారు. అర్హులైన జర్నలిస్టులను గుర్తించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, వెంటనే ఇండ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించాలని డీజేఎఫ్ డబ్ల్యూ నాయకులు జిల్లా అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్, జాతీయ పీఆర్ఓ మామిడి స్వామి, మహిళా అధ్యక్షురాలు వోడ్నాల లత, ప్రధాన కార్యదర్శి కన్నూరి జేష్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, రావుల రాజ్‌కుమార్, ప్రచార కార్యదర్శి మాదేశి శ్రావణ్‌కుమార్, జర్నలిస్టులు మంథని లక్ష్మణ్, అసంపల్లి స్వామి, బంధాల రాజశేఖర్, బడికెల కృష్ణ, వోడ్నాల తిరుపతి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



నాగర్‌కర్నూల్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : మెదక్ పట్టణంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ ఎదురుగా పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను హరించే నల్ల చట్టాలేనని విమర్శించారు. బ్రిటిష్ పాలన కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రద్దు చేస్తూ, కార్పొరేట్లకు లాభదాయకంగా ఉండే విధంగా లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తోందని తెలిపారు. పని గంటల పెంపు, రోజువారీ కనీస వేతనం ?175గా నిర్ణయం కార్మికులపై తీవ్రమైన అన్యాయమని పేర్కొన్నారు. కనీస వేతనం ?26,000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక-ప్రజా-రైతు వ్యతిరేక విధానాలను ఖండించడమే కాకుండా భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకునే వేదికగా రాష్ట్ర మహాసభలు నిలవనున్నాయని ఆయన తెలిపారు. మహాసభలకు కామ్రేడ్ చుక్క రాములు సభాధ్యక్షులుగా, ముఖ్య అతిథులుగా కామ్రేడ్ బివి రాఘవులు, కామ్రేడ్ కె. హేమలత, వక్తలుగా కామ్రేడ్ సాయిబాబు, కామ్రేడ్ పాలడుగు భాస్కర్, కామ్రేడ్ ఎస్. వీరయ్యతదితరులు పాల్గొనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, శ్రీను, మోహన్, పరశురాములు, రాములు, మసన్న,రాము, బాలయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ లింగాపురంలో సర్పంచ్ పదవికి తండ్రి-కొడుకుల పోటీ..



మెదక్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : మెదక్ జిల్లాలోని రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపురం గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈసారి ప్రత్యేక ఆకర్షణగా మారాయి. ఎందుకంటే, సర్పంచ్ పదవి కోసం తండ్రి కొడుకులిద్దరూ బరిలో నిలవడంతో గ్రామం మాత్రమే కాదు మండల వ్యాప్తంగా ఈ విషయంపై చర్చ మొదలైంది. గ్రామానికి చెందిన మానెగల రామకృష్ణయ్య, ఆయన కుమారుడు వెంకటేశ్వర్లు ఇద్దరూ ఒకే పదవికి నామినేషన్ దాఖలు చేయడం రాజకీయ వర్గాలలో, స్థానిక ప్రజలలో ఆసక్తిని రేకెత్తించింది. గ్రామ సమాచారం ప్రకారం మొత్తం 1,563 మంది జనాభాతో ఉన్న ఝాన్సీ లింగాపురంలో పదిమంది అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. మొత్తం 10వార్డులతో ఉన్న ఈ గ్రామ పంచాయతీ సాధారణంగా సాధారణ పోటీలు, ఊరి రాజకీయం కేంద్రంగా ఉండేది. కానీ ఈసారి కుటుంబ సభ్యుల మధ్య పోటీ రావడంతో రాజకీయ ఉత్కంఠ మరింతగా పెరిగింది. తండ్రి రామకృష్ణయ్య గ్రామాభివృద్ధి, నిర్మాణాత్మక కార్యక్రమాలు, ప్రజల సమస్యలపై తనకున్న అనుభవాన్ని ప్రజలకు వివరించగా, కొడుకు వెంకటేశ్వర్లు యువత ప్రాతినిధ్యం, పారదర్శక పరిపాలన, గ్రామంలో ప్రాథమిక సదుపాయాల బలోపేతం పేరుతో తన ప్రచారాన్ని ప్రారంభించినట్లు సమాచారం. ఇద్దరి అనుచరులు వేర్వేరు బృందాలుగా ప్రచారాన్ని ప్రారంభించడంతో గ్రామం రెండు వర్గాలుగా విభజించుకున్నట్లు కనిపిస్తోంది. గ్రామ పెద్దలు, స్థానిక నేతలు, సాధారణ ఓటర్లు తండ్రి%-%కొడుకుల పోటీపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది కుటుంబలోపల ఆరోగ్యకరమైన పోటీగా చూడాలి. ఎవరు మంచిగా పనిచేస్తారో వారినే ప్రజలు ఎన్నుకుంటారు" అని కొందరు అభిప్రాయపడుతుండగా,తండ్రి%-%కొడుకులిద్దరూ పోటీ చేయడం వల్ల గ్రామం రాజకీయంగా విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటోందని మరి కొందరు అంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి గ్రామంలో ఉత్సాహం, ఆసక్తి, రాజకీయ చర్చలు మరింతగా పెరిగాయి. రోజు రోజుకూ ప్రచారం వేగం పెరుగుతుండగా,తండ్రి%-%కొడుకులిద్దరూ తమ తమ వర్గాలను బలోపేతం చేసే దిశగా పనిచేస్తున్నారు. గ్రామంలో ఎవరి బలం ఎక్కువ? ఎవరి ప్రచారం ప్రభావం ఎక్కువ? చివరికి ప్రజల తీర్పు ఎవరి పక్షాన పడుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఝాన్సీ లింగాపురం గ్రామంలో జరుగుతున్న ఈ తండ్రి%-%కొడుకుల పోటీ మండలంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా చర్చకు కారణమైంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఈ పోటీ మరింత హాట్‌టాపిక్‌గా కొనసాగుతోంది.

# బీసీ నాయకుల ముందస్తు అరెస్టు....




పెద్దపల్లిటౌన్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా బీసీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామంటూ ప్రకటించి అమలు చేయకపోవడం పై బీసీ నాయకులు సీఎం సభకు వెళ్లకుండా పోత్కపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వారిలో బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్, యూత్ జనరల్ సెక్రటరీ చర్లపల్లి రాజు గౌడ్లు ఉన్నారు.

# కేసిఆర్ దత్తత గ్రామం ఎర్రవెల్లిలో సర్పంచ్ ఏకగ్రీవం



మెదక్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో అనేక గ్రామాల్లో రాజకీయ చర్చలు వేడెక్కుతున్నాయి. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దత్తత గ్రామంగా గుర్తింపు పొందిన ఎర్రవెల్లి గ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా నిలవడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. సిద్దిపేట జిల్లా మారుక్ మండల పరిధిలోని ఎర్రవెల్లిలో %దీ=హా% పార్టీ బలపరిచిన అభ్యర్థి కవిత రామ్మోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజకీయంగా ప్రతిష్టాత్మకంగా భావించే ఈ గ్రామంలో ఏకగ్రీవ ఎన్నిక జరగడం స్థానికుల ఏకాభిప్రాయం, ఆగ్రహ విముక్త నిర్ణయానికి నిదర్శనంగా నిలిచింది. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం మాట్లాడిన రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... కేసిఆర్ దత్తత గ్రామంలో నాపై ఉంచిన నమ్మకాన్ని ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటాను. ప్రతి కార్యకర్తకు అండగా, ప్రజలకు అందుబాటులో ఉంటాను. గ్రామ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం నా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఇకపోతే, ఇదే మండలంలోని నరసన్నపేట గ్రామంలో కూడా %దీ=హా% అభ్యర్థి ఏకగ్రీవం కావడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఎర్రవెల్లిలో ఏకగ్రీవ ఎన్నిక జరిగిందన్న వార్తతో %దీ=హా% నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి కెసిఆర్, హరీష్ రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో మూడు విడతలుగా జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియ శాంతియుతంగా కొనసాగుతోంది. గ్రామాల్లో అభ్యర్థుల సమీకరణ, కార్యకర్తల చర్చలు, ప్రజల్లో ఉత్సాహ వాతావరణం కన్పిస్తోంది.

# అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు

## - పట్టుదలతో అంగవైకల్యాన్ని జయించాలి...

## - అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న అదనపు రెవిన్యూ కలెక్టర్




పెద్దపల్లిబ్యూరో,డిసెంబర్ -03(ఆకాంక్ష) : అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలో అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొన్నారు. అదనపు రెవిన్యూ కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ... దివ్యాంగులు మనోధైర్యంతో జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించే దిశగా పనిచేయాలని, జీవితంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డం కావద్దని, పట్టుదలతో, ఆత్మస్థైర్యంతో అంగవైకల్యాన్ని జయించాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాలలో రిజర్వేషన్లు, వసతులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, దివ్యాంగులకు న్యాయపరమైన సహాయం అందించేందుకు జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఉపయోగించుకుని న్యాయ సహాయం పొందాలని, ప్రతి దివ్యాంగులు సదరం క్యాంప్ హాజరై క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మానసికంగా దివ్యాంగులు అనే భావన నుంచి దూరంగా ఉండాలని, సామాన్యులతో పాటు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని, ప్రపంచ అందుల క్రికెట్ కప్ పోటీలలో విజయం సాధించి భారతదేశానికి ప్రపంచ క్రికెట్ కప్ అందించారని, పారాలింపిక్ ఒలంపిక్స్ క్రీడలలో కూడా రాణిస్తున్నారని అన్నారు. దివ్యాంగులు ఏకాగ్రతతో ఓపికతో పనులు సాధించే దిశగా కృషి చేయాలని విఫలం చెందితే నిరాశ చెందకుండా మళ్లీ కృషి చేయాలని తెలిపారు. లోపాన్ని మరిచి పట్టుదలతో దివ్యాంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని పట్టుదలతో ఉండాలని ఎవరికి తీసుపోకుండా మంచి నైపుణ్యంతో దివ్యాంగులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ లీడ్, ఎన్. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్, భాను ,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ,డి.ఎం హెచ్. ఓ. డాక్టర్ వాణిశ్రీ, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, సూపరిండెంట్ రాజయ్య, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యంతరాల పరిష్కారం తర్వాతే బైపాస్ రోడ్డు భూ సేకరణ

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



పెద్దపల్లిబ్యూరో,డిసెంబర్-03(ఆకాంక్ష) : అభ్యంతరాల పరిష్కారం తర్వాతే బైపాస్ రోడ్డు భూ సేకరణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిమిత్తం చేపట్టిన ఎంజాయ్మెంట్ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం బైపాస్ రోడ్డు మంజూరు చేసిందని, బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్కరించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెరుగైన పరిహారంతో రైతులను ఒప్పించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఇన్చార్జి తహసిల్దార్ విజేందర్, సర్వేయర్ లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం


## - దివ్యాంగులకు చంక కర్రలు దుప్పట్లు అందించిన శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి



హైదరాబాద్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ ఎన్టీఆర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి హరినాధ రెడ్డి, శేఖర చారి హాజరై దివ్యాంగులకు చంక క్రరెలు దుప్పట్లు, అందించి వారిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ మనసు కాదు అని, అంగవైకల్యంతో బాధపడకుండా ఆత్మవిశ్వాసంతో బ్రతకాలని సూచించారు. దివ్యాంగులు నేడు అన్ని రంగాలలో సత్తా చాటుతున్నారని వారిని అభినందించారు. దివ్యాంగులకు ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని వారు అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు వచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తీర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్రఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి గౌడ్, పిఓడబ్ల్యూ విముక్తి కన్వీనర్ పెర్క సునీత, తెలంగాణ ఐక్యవేదిక వ్యవస్థాపకులు మబ్బు బాలు, జవహర్ నగర్ దివ్యాంగుల నాయకులు పెద్ద మేతరి రాము, డప్పు శీను, రమేష్,సమ్మయ్య, గణేష్,సోను, మరియు శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ స్వాములు వెంకట్ రెడ్డి, మహేష్ చారి, మాధవరెడ్డి , స్థానిక దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ, భద్రత కోసం మఫ్టీ లో షి టీమ్స్ నిఘా

## - సోషల్ మీడియా మద్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి
## - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



రామగుండం క్రైం. డిసెంబర్ 03(ఆకాంక్ష) : మహిళలు, యువతుల రక్షణ కోసమే షీటీం ఉందని, మహిళల రక్షణ, భద్రత పోలీసు బాధ్యత లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో షీ టీమ్స్ స్కూల్, కళాశాలలు, ఆఫీస్ లు ముగిసే సమయానికి స్కూల్స్, కళాశాల, బస్టాండ్ ప్రధాన కూడళ్ళ వద్ద ఎక్కువగా బాలికలు, మహిళలు ప్రయాణాలు చేసే సమయంలో వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అని క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య సాధారణ జనాల వలె మఫ్టీ లో ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుందని, కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో కేసు, గుడచ్, బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు 100కు డయల్ చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు. టీ సేఫ్ యాప్, మహిళల భద్రత, రక్షణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నామని వివరించారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, లేదా ఆన్లైన్ క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా కూడా స్వీకరిస్తామన్నారు. ఎవరైనా వేధింపులు, అసభ్య ప్రవర్తన, మాట్లాడడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు, మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. పోలీసు శాఖ మీకు అండగా ఉంటుంది. మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నాం, తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే వారిపై చట్ట పరమైన చర్యలకు ఆధారం అన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.

# జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించపోతే ఆందోళనలు తప్పవు..!

## - టీయుడబ్ల్యుజె పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు ఎం.వంశీ



గోదావరిఖని. డిసెంబర్ 03 (ఆకాంక్ష) : జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించపోతే ఆందోళనలు తప్పవని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు ఎం.వంశీ అన్నారు. జర్నలిస్టులు తమ హక్కుల సాధనకై బుధవారం హైదరాబాద్ లోని సమాచార, పౌర సంబంధాల కార్యాలయం ముందు ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో వేలాది మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. జిల్లా శాఖ నుంచి కూడా జర్నలిస్టులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల పరిష్కారించకుండా నాడు పదేళ్ల కాలం టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, నేడు రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులతోపాటు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లాస్టలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల కోసం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తే, ఇప్పటికి సానుకూలంగా స్పందించక పోవడంతోనే మహాధర్నా నిర్వహించాల్సి వచ్చిందన్నారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, జర్నలిస్టులకు హెల్త్ కార్డులను మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ నాయకులు పాలకుర్తి విజయ్ కుమార్ తోపాటు యూనియన్ జిల్లా నాయకులు పి.శ్యామ్ సుందర్, జక్కం సత్యనారాయణ, గోలి సమ్మిరెడ్డి, కే.ఎస్.వాసు, సురభి శ్రీధర్, మనోహర్ రెడ్డి, బైరం సతీష్, రాజ్ కుమార్, డబ్బేట శంకర్, సుధీర్ బాబు, మామిడి సత్యనారాయణ, కృష్ణ, మెండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## - రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని




పెద్దపల్లిబ్యూరో, డిసెంబర్ 03(ఆకాంక్ష) : పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి, ఎన్నికల సాధారణపరిశీలకులు నరసింహారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ.. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు,బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండాచర్యలుచేపట్టాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యతపై అవగాహనకల్పించేందుకుస్వీప్కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు ఉన్నాయని, నామినేషన్లు ప్రక్రియ సజావుగా జరుగుతుందని నిబంధనల ప్రకారం స్క్రూటిని ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..పెద్దపెల్లి జిల్లాలో మొదటి రెండు విడుదలలో ఎక్కడ కూడా సింగిల్ నామినేషన్ మాత్రమే దాఖలైన స్థానాలు లేవని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మీద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. రామగుండం నుంచి పాల్గొన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా మాట్లాడుతూ.. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4 అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలోహౌజెడ్పీ సిఈఓ నరేందర్, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మహా ధర్నా సక్సెస్...





హైదరాబాద్. డిసెంబర్ 03(ఆకాంక్ష) : పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మాసాబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (%ఖఔజీ%) ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్యరీతిలో విజయవంతం అయ్యింది. టీయూడబ్ల్యూజే పిలుపుపై స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఏంతో ఉత్సాహంగా, భారీగా జర్నలిస్టులు తరలి రావడం విశేషం. జర్నలిస్టుల నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. సమాచార శాఖ చరిత్రలో, ఆ కార్యాలయం వద్ద ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా చేయడం ప్రప్రథమని పోలీసు అధికారులతో సహా పలువురు సీనియర్ పాత్రికేయులు చర్చించుకోవడం విశేషం. ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం. ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి,వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి,మధు గౌడ్, ఫైసల్,హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ. రాజేష్, ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకులతో చెలగటాలాడితే మూల్యం చెల్లించక తప్పదు

## - జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది
## - గోదావరిఖని సీనియర్ జర్నలిస్టులు దయానంద్ గాంధీ మాధవరావు



గోదావరిఖని. డిసెంబర్ 03(ఆకాంక్ష) : సమాజ సేవకులతో చెలగటాలాడితే మూల్యం చెల్లించక తప్పదని, ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని గోదావరిఖని సీనియర్ పాత్రికేయులు కోల లక్ష్మణ్, దయానంద్ గాంధీ, డి మాధవరావు, పూదరి కుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నల్ల నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు అకిటేషన్ కార్డు హెల్త్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ సమాచార శాఖ కార్యాలయం ముందు చేపట్టే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి వెళ్తున్న సమయంలో పోలీసులు నిర్బంధం చేసి వారిని అడ్డుకోవడం సరైనది కాదని హెచ్చరించారు. జర్నలిస్టులతో చెలగటాలాడితే ప్రభుత్వాలే కుప్పకూలిపోయిన సంఘటనలు ఉన్నాయని అది గుర్తు చేసుకోవాలన్నారు. ఎటువంటి జీతభత్యాలు లేకుండా ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుక వెళ్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వారు ఖండించారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర్, గంట రవీందర్, గడ్డం శ్యామ్ కుమార్, కే పి కుమార్, సమ్మయ్య, పెనగొండ సతీష్, మామిడి అశోక్, విజయ్, మధుకర్, రంగు తిరుపతి, శ్రీనివాస్, శ్రీనివాస్, కరాటే శ్రీను. బొల్లం మధుకర్. సదానందం, కోదాటి కుమార్, శివ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలి

## మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ జిల్లా కమిటీ

(ఆకాంక్ష న్యూస్)

యాదాద్రి బువనగిరి, డిసెంబర్ 3 : మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25 నాడు జరుపుకోనే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు మరియు బోనగిరి జోన్ డిసిపి ఆకాంష్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 25 నాడు జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకుంటారన్నారు. మన జిల్లాలో కూడా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవడానికి శాంతియుత వాతావరణం కల్పించాలని దానికి జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలని వారు ఈ సందర్భంగా అన్నారు. దసరా, వినాయక చవితి, మరియు రంజాన్, బక్రీద్ పండుగలకు ఏ విధంగా శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేస్తారో అలాగే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కూడా శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని మతాల వారిని ఆహ్వానించి మరియు ప్రభుత్వం ద్వారా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. భువనగిరి పట్టణంలో అన్ని మతాలకు సంబంధించిన పండుగలు శాంతియుత వాతావరణంలో అన్ని




మతాలవారు కలిసిమెలిసి జరుపుకుంటారని అన్నారు. ఈ ఆనవాయితీని కొనసాగించడానికి తగిన ఏర్పాట్లు చేసి క్రైస్తవ సోదరులకు సహకారం అందించాలని కోరారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఈనెల 20వ తేది నుండి ప్రారంభమయ్యే కైరల్స్ ను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు వారి ఇండ్లలో క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలపడానికి రాత్రి 8గంటల సమయంలో వారి ఇండ్లలో ప్రార్ధనలు జరుపుకుంటారని ఇట్టి ప్రార్ధనలు జరుపుకోవడానికి క్రైస్తవ సోదరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా పోలీస్ శాఖ వారి నుండి బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనికి అడిషనల్ కలెక్టర్ మరియు డిసిపి సానుకూలంగా స్పందించారని తెలియజేస్తూ డిసిపికి మరియు అడిషనల్ కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాష, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, కోశాధికారి బైరపాక సిరిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ రషీద్, కార్యదర్శి షేక్ బుర్హాన్, క్రైస్తవ పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రెవ.డి.జాన్సన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెవ. జూలియస్,కోశాధికారి బట్టు ప్రేమ్ కుమార్,రెవ. ఆనంద్ రావు,రెవ.కాస్పరాజు, కిరణ్ కుమార్, వివిధ సంఘాల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఖనిలో రైజింగ్ రామగుండం బహిరంగ సభ

## - విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకుల పిలుపు

(ఆకాంక్ష న్యూస్)

గోదావరిఖని టౌన్, డిసెంబర్ 03 : ప్రజా పాలన ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రైజింగ్ రామగుండం పేరుతో గురువారం సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని చౌరస్తాలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, 800 కోట్లతో రామగుండం నగరంలో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్ తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయిన సందర్భంగా, క్యాబినెట్ లో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ కు, ఓసిపి ఫోర్ లో హైడల్ పవర్ కు ఆమోదం పొందిన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ జరిగే ఈ సభలో ఈ ప్రాంత వ్యాపారులు, కార్మికులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, ముస్తఫా, కందూరి శ్రీనివాస్ రెడ్డి, గోపగోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్

(ఆకాంక్ష న్యూస్)

యాదాద్రి బువనగిరి, డిసెంబర్ 3 : హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం భువనగిరి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో హిందూ దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అధిష్టానం మెప్పు కోసం రేవంత్ రెడ్డి సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ అంటే కేవలం ముస్లింల కోసం ముస్లింల పార్టీ అని వారి మెప్పు పొందడం కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా హిందూ దేవి దేవతలను కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి హిందువు అయివుండి మాట్లాడే ప్రాంగణంలో హిందువులు ఉన్నా కూడా అభ్యంతరం వ్యక్తం చేయకపోవడం ఒక వర్గానికి వత్తాసు పలికే విధంగా మాట్లాడడం హేయమైన చర్య అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పోతంశెట్టి రవీందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, కోళ్ల బిక్షపతి , డి లక్ష్మీనారాయణ, మంగు నరసింహారావు, నల్ల మాస వెంకటేష్ , తంగళ్ళపల్లి గిరిధరాచారి,పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, బెజ్జంకి రామకృష్ణ రెడ్డి, కొల్లోజు సతీష్, యాట వెంకటేష్, తిరుమలేష్, కొలిచెలిమ మల్లికార్జున, ఎర్రబెల్లి నాగరాజు, నరాల రమేష్, హీరేకర్ కిషంజి, సతీష్ రెడ్డి, కోళ్ల పరమేష్, లక్ష్మణ్ ,కనుకుంట్ల రమేష్, ఎదగని సంతోష్,గీస కొండల్, వస నర్సింగ్, తుమ్మల నాగేష్, రాజు చారి, రత్నపురం ప్రవీణ్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడానికి ధైర్యంగా ఉండాలి

## - ఎన్టీపీసి సంస్థ ఈ.డి (అర్ అండ్ ఎం) చందన్ కుమార్ సమంత

(ఆకాంక్ష న్యూస్)

కోల్‌సిటి (గోదావరిఖని), డిసెంబర్ 3 : దివ్యాంగులు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడానికి గాను ధైర్యంగా ఉండాలని రామగుండం ఎన్టిపిసి సంస్థ ఈ.డి (అర్ అండ్ ఎం) చందన్ కుమార్ సమంత అన్నారు. దివ్యాంగులు ఏదైనా ఒకటి సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగాలని కూడా ఆయన సూచించారు.రామగుండం ఎన్టీపీసీ మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలోని ఎచ్ ఓపి కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎన్టీపీసీ ఈడి (అర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత హాజరయ్యారు.ముందుగా అయన జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన కార్యక్రమం ప్రారంభించారు. తరువాత కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో జి.ఎం. (ఓఅండ్ ఎం), మనీష్ అగర్వాల్, జి.ఎం. (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్, ఎన్టీపీసీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి నలుగురు సర్పంచులు ఏకగ్రీవం

## - గత అభివృద్ధిని ఆదరించిన ప్రజలకు అండగా నిలబడతా....
## - ప్రతిపక్ష పార్టీగా నాలుగు సర్పంచు స్థానాలు సాధించడం
## - ప్రజల ఆశీర్వాదం... ఇది శుభ పరిణామం
## - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

వనపర్తి, డిసెంబర్ 3 : మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం ప్రజల సమస్యల పట్ల స్పందించామని ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీయే మాకు అండ



అని నమ్మి నలుగురు సర్పంచులను ఏకగ్రీవం చేశారని ఇదే ఉత్సాహముతో పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి మరియు గత ప్రభుత్వ పథకాలను ప్రజలకు గుర్తు చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. మొదటి దశలో బీఆర్ఎస్ పార్టీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌ల వివరాలు ఇలా వున్నాయి. ఘన్పూర్ మండలం కర్నె గ్రామానికి చెందిన కొడవత్ శాంతి, ఈమె రెండోసారి ఏకగ్రీవం కావడం విశేషం. అలాగే ఇదే మండలానికి చెందిన కోతులకుంట తండాకు చెందిన కేతావత్ చంద్రమ్మ, గోపాలపేట మండలానికి చెందిన ఆముదాలకుంట తండాకు చెందిన ముదావత్ కవిత, ఇదే మండలానికి చెందిన లక్ష్మిదేవిపల్లి గ్రామానికి చెందిన బంగారయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా గ్రామీణాభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని బిఆర్ఎస్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజల విశ్వాసానికి కట్టుబడి పనిచేస్తాం అని మరొక్కసారి ఏకగ్రీవం చేసిన గ్రామాల ప్రజలకు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మత్స్యకారులు మత్స్య సంపదపై దృష్టి సాధించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



(ఆకాంక్ష న్యూస్)

నిర్మల్, డిసెంబర్ 03 : మత్స్యకారులు మత్స్య సంపద పెంపు పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం ద్యాంగాపూర్ గ్రామంలోని చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారులు మత్స్య సంపద వల్ల ఆర్థికంగా బలపడవచ్చు అని అన్నారు. విడుదల చేసిన చేప పిల్లలు, సరైన సైజుకు రాగానే, చేపలను పట్టి విక్రయించి లాభాలు పొందాలని ఆశించారు. ఈ చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఏడి ఫిషరీస్ రాజనర్సయ్య, తాసిల్దార్ ప్రభాకర్, మత్స్యకారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయనో ఔట్ డేటెడ్ నాయకుడు

## - దందాలు బంద్ కావడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారు - కాంగ్రెస్ నేతల ఆరోపణ

(ఆకాంక్ష న్యూస్)

గోదావరిఖని టౌన్, డిసెంబర్ 03 : రామగుండంలో ఔట్ డేటెడ్ పీసులైన బీఆర్ఎస్ నాయకులను ఎవ్వరూ పట్టించుకోరనీ, యూనిట్ కు, మెగావాట్ కు వ్యత్యాసం తెలియనివారు ప్రెస్ మీట్లు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ కోసం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రతిపక్షంలో ఉండి పోరాటం చేసారని, ఎమ్మెల్యే అయిన తర్వాత సాధించడం జరిగిందన్నారు. మంచి గట్స్ ఉన్న ఎమ్మెల్యేను అభినందించాల్సింది పోయి అర్థంపర్థం లేని అబద్ధపు మాటలు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నేత కౌశిక్ హరిని ఉద్దేశిస్తూ మండిపడ్డారు. రామగుండంలో నూతన పవర్ ప్లాంట్ ఏర్పాటుతో ప్రజలకు మంచి చేయాలని, ఇక్కడ నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే చూస్తుంటే.. కమీషన్ల



కోసం అంటూ మతిభ్రమించిన మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషన్ల కోసం పనిచేయడానికి ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని, ఇప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని మరిచారా అంటూ చమత్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా బూడిద, ఇసుక అమ్ముకొని బతికే నాయకులకు, ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ వచ్చిన తర్వాత ఆ దందా బంద్ కావడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం అంటే ఆర్ఎఫ్సీఎల్ లో, ప్రభుత్వ ఆసుపత్రిలో లక్షల రూపాయలకు ఉద్యోగాలను అమ్ముకోవడమని, ప్రజలకు మంచి చేయడం కమీషన్లకు పనిచేయడం కాదన్నారు. చందర్ మాజీ ఎమ్మెల్యేగా.. పనిచేసిన అనుభవాన్ని ప్రజలకు మంచిచేయడం కోసం వాడాలని, ఇలా అబద్ధపు ప్రచారం కోసం వాడడం మానుకోవాలని హితవు పలికారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, కాల్వ లింగస్వామి, ముస్తఫా, కందూరి శ్రీనివాస్ రెడ్డి, గోపగోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రినగర్ శ్రీరామ్‌నగర్ కాలనీలో ప్రజా సమస్యల పరిశీలన

(ఆకాంక్ష న్యూస్)



మేడ్చల్ మల్కాజిగిరి, డిసెంబర్ 3 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రినగర్‌లో రోడ్డు, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని కాలనీ వాసులు తెలియజేయడంతో, వారితో కలిసి కాలనీ అంతటా పర్యటించి సమస్యలు ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అధికారులను బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి పరిష్కరించాలని కోరారు. శ్రీరామ్ నగర్ కాలనీలో నూతనంగా శాంక్షన్ అయి నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు .పర్యటన సమయంలో కాలనీ వాసులు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరిన నేపథ్యంలో, స్ట్రీట్ లైట్స్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, పాపయ్య దొర, నిఖిల్ రాజ్, శ్రవణ్, ఆంజనేయులు, సత్యనారాయణ, మురళి రాజ్, నాగార్జున, కిరణ్ కుమార్, చంద్రశేఖర్, రమేష్, రజనీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంతోష్, ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి, మహేష్, వెంకటేశ్వర్ రావు, రవీందర్, సాయి కృష్ణ, రాజశేఖర్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవతల పట్ల సీఎం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

## - బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్
## - ఖనిలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కాల్చివేత

(ఆకాంక్ష న్యూస్)



కోల్‌సిటి (గోదావరిఖని), డిసెంబర్ 3 : హిందూ దేవుళ్ళ పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న వ్యతిరేకత మరోసారి స్పష్టమైందని, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి హిందువుల దేవతలపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పెద్దపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ అన్నారు.హిందూ దేవుళ్ల పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం సీఎం (ఫ్లెక్సీ) చిత్రపటాన్ని కాల్చి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలనిడిమాండ్ చేశారు, హిందూ సమాజం జాగృతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువు చేసుకుందన్నారు. హిందువులందరూ ఐక్యమత్యంగా ఉండి భవిష్యత్తులో కాంగ్రెస్ ను తరిమికొట్టాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్, సీనియర్ నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మాదర బోయిన రాకేష్, మడికొండ శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్

(ఆకాంక్ష న్యూస్)

మేడ్చల్ మల్కాజిగిరి, డిసెంబర్ 3 :కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్‌లోని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,వెంకటేశ్వర నగర్ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం సభ్యులు భాగస్వామ్యులై ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి కాలనీ అభివృద్ధికై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నాగదీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోహర్ ముదిరాజ్, కోశాధికారి జ్ఞానేశ్వర్ గౌడ్, సలహాదారులు చంద్ర గౌడ్, ఆంజనేయ రెడ్డి పాల్గొన్నారు.




# హిందూ భావాలను రక్షిస్తూ నిరసన : సీఎం దిష్టిబొమ్మ దహనం

(ఆకాంక్ష న్యూస్)

మేడ్చల్ మల్కాజిగిరి, డిసెంబర్ 3 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద, డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హిందూ దేవి దేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, రేవంత్ రెడ్డి, దిష్టిబొమ్మను దహనం దహనం చేశారు. నిరసన కార్యక్రమంలో, దేవి దేవతలను అవమానించే వ్యాఖ్యలు హిందూ సమాజం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని, ప్రభుత్వం వైఖరిపై బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ఆందోళన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జాన్సీ, సతీష్ చక్రవర్తి, అరవింద్, సతీష్, ఎశ్వంత్, సంజీవ్ రెడ్డి, నాగమణి, సతీష్ రంగంపేట్, ప్రసాద్ శర్మ, మూర్తి, దత్తు, హేమంత్ పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## ఎండాకాలంలో బీర్లు ఎక్కువగా తాగేవారికి బ్యాడ్ న్యూస్.. ఆ బీర్లు తాగితే పరలోకానికే అంట!

ఎండలు భారీగా మండుతున్నాయి. సమయం పదకొండు అవ్వగానే మాడు మండుతుంది. కాలు బయటికి పెడితేనే చాలు ఎండలో మాడిపోయిన ఫీలింగ్ అనిపిస్తుంది. దీంతో చాలా మంది చల్లని కూల్ డ్రింక్స్, చల్ల చల్లని వాటర్ తాగుతుంటారు. ఇంకా కొంతమంది బీర్లు తెగ లాగించేస్తున్నారు. ఈ వేడి నుండి తప్పించుకోవడానికి లిక్కర్ బదులుగా బీర్‌కి మొగ్గు చూపిస్తున్నారు. అయితే, బీర్ తాగడం అనేది అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీసే అవకాశం ఉన్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడు దానిని గురించి వివరంగా చూద్దాం.

బీర్ మద్యపానం వల్ల సమస్యలు

బీర్ తాగడం చాలా మందికి అలవాటుగా మారింది, ముఖ్యంగా వేసవిలో. కానీ ఇది ఎక్కువగా తాగితే అనేక అనారోగ్య సమస్యలను తీసుకొచ్చే ప్రమాదం ఉంది. బీర్ తాగితే ఏమవుతుంది? ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది చూద్దాం..

1. బరువు పెరగడం బీర్‌లో చాలా ఎక్కువ క్యాలరీలు ఉంటాయి. దాంతో, రోజుకో బీర్ తాగడం వల్ల బరువు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్లో 2015లో ప్రచురితమైన అధ్యయనంలో, రోజూ బీర్ తాగడం వల్ల శరీరంలో కొవ్వు పెరుగుతుందని, దీని వల్ల ఊబకాయం సమస్యలు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. సుమారు 1,000 మందికి పైగా పురుషులు మరియు మహిళలపై 4 సంవత్సరాల పాటు పరిశోధన నిర్వహించారు. ఆ ఫలితాల ప్రకారం, బీర్ తాగడం ఎక్కువైతే, శరీరంలో సర్ఫేస్ లోకాలో కాలరీలు ఎక్కువగా చేరతాయి.

2. కాలేయానికి హాని మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవం కాలేయం. కానీ ఎక్కువగా బీర్ తాగడం, కాలేయం మీద నెగటివ్ ప్రభావం చూపుతుంది. కాలేయం మెటాబలిజం, ఫిల్టరేషన్ ప్రక్రియలను నిర్వహించే ముఖ్యమైన అవయవం. వీటిపై ప్రభావం పడితే, శరీరంలో విషపదార్థాల ప్రవాహం పెరిగిపోవచ్చు.

3. హృదయ సంబంధిత సమస్యలు

ఇంకా, యూరోపియన్ హార్ట్ జర్నల్ నివేదిక ప్రకారం, రోజూ బీర్ తాగడం వల్ల హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. హృదయ స్పందనకు సంబంధించిన సమస్యలు, హార్ట్ అటాక్‌కి దారితీస్తాయి. ఎక్కువగా బీర్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

4. నిద్ర సమస్యలు బీర్ తాగడం రాత్రి నిద్రపై కూడా ప్రభావం చూపిస్తుంది. క్లినికల్ స్లీప్ మెడిసిన్ జర్నల్ ప్రకారం, రాత్రి బీర్ తాగడం వల్ల నిద్రకు అంతరాయం ఏర్పడుతుంది. మనం బీర్ తాగిన తరువాత నిద్రలో అంతరాయాలు కలుగుతాయి, దీంతో మానసిక ఆరోగ్యంపై నెగటివ్ ప్రభావం చూపిస్తుంది. మరింత జాగ్రత్త బీర్ తాగడం అలవాటు అయినా, దీన్ని పరిమితం చేయడం అవసరం. లవలవి పద్ధతుల్లో తీసుకోకుండా, దానిని నియంత్రించుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఎండలతో వేడి ఎక్కువగా ఉండే ఈ సమయంలో, నీటి పానీయాలు, తాజా పండ్ల జ్యూస్‌లు తాగడం ఉత్తమంగా ఉంటుంది. అలాగే, బీర్ లేదా ఇతర మద్యపానాలను పర్యాయంగా ఆహారంతో తీసుకోవడం, దానితో కలిగే అనారోగ్య ప్రభావాలను తగ్గించవచ్చు. పరిష్కారం ఈ సీజన్‌లో, బీర్ అలవాట్లను నియంత్రించండి, లేదా మరింత ఆరోగ్యకరమైన పానీయాలు ఎంపిక చేయండి. ఎప్పుడూ ప్రోటీన్, విటమిన్ మరియు ఖనిజాలతో నిండిన ఆహారాలు తీసుకోవడం వల్ల, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## ప్రతిరోజూ ఒక్క గ్లాస్ ఈ గంజి తాగితే.. నెలలో 4 కిలో బరువు తగ్గుతారు.. ఎలా చేసుకోవాలంటే?

ఈ రోజుల్లో బరువు తగ్గడం అనేది చాలా మంది లక్ష్యం. ఆ లక్ష్యంతో, చాలా మంది ఉదయం నిద్రలేచినప్పటి నుంచి జిమ్‌లో కష్టపడి వ్యాయామం చేస్తారు. కానీ బరువు తగ్గడానికి అది మాత్రమే సరిపోదు. మనం తినే ఆహారాలు కూడా బరువు తగ్గడానికి బాగా సహాయపడతాయి. దానికోసం మనం సరైన ఆహార పదార్థాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. శరీరంలోని చెడు కొవ్వును కరిగించడానికి సహాయపడే అనేక ఆహార పదార్థాలు ఉన్నాయి. వాటిలో, బార్లీ మరియు మిల్లెట్ ముఖ్యమైనవి. ఈ రెండూ శరీర బరువు యొక్క మాయాజాలాన్ని అర్థం చేసుకుంటాయి. ఈ రెండింటితో గంజి తయారు చేసి తాగితే శరీరంలోని చెడు కొవ్వులు కరిగి తొలగిపోతాయి. మరి మీరు కూడా బార్లీ గంజి ఎలా తయారు చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ పూర్తిగా చదివి బార్లీ గంజి ఎలా తయారు చేసుకోవాలి, దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకోండి.

**ఈ బార్లీ గంజి తయారీకి కావాల్సిన పదార్థాలు:** బార్లీ పొడి కోసం కాలే - 1 కప్పు బార్లీ - 1 కప్పు మిరియాలు - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - 2 టేబుల్ స్పూన్లు గంజి కోసం నీళ్లు - 2 కప్పులు, బార్లీ పొడి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి సరిపడా, వెల్లుల్లి - 2 రెబ్బలు.

**బార్లీ గంజి తయారీ విధానం :** ముందుగా స్టవ్ మీద ఫ్రైయింగ్ పాన్ పెట్టి, అందులో ఉల్లిపాయలు వేసి, అవి రంగు మారి చిటపటలాడే వరకు వేయించాలి. ఆ తరువాత తీసివేసి అవి చల్లబరచడానికి ఒక ప్లేట్ మీద ఉంచాలి. తర్వాత, అదే పాన్ ని స్టవ్ మీద పెట్టి, బార్లీ వేసి, రంగు మారే వరకు వేయించి, తీసి,



ప్లేట్ మీద ఉంచి చల్లబరచాలి. తర్వాత అదే పాన్ ని మళ్ళీ స్టవ్ మీద పెట్టి, 2 టేబుల్ స్పూన్ల మిరియాల గింజలు వేసి, వాటిని వేయించి, బార్లీలో కలపండి. తర్వాత జీలకర్ర వేసి తేలికగా వేయించి, ఆపై బార్లీతో కలిపి చల్లారనివ్వాలి. తర్వాత, ముందుగా వేయించిన మెంతుల గింజలను మిక్సర్ జార్‌లో వేసి, వాటిని బాగా రుబ్బుకుని, మెత్తగా పొడి చేసి, వెడల్పాటి ప్లేట్‌లో ఉంచండి. తర్వాత, అదే జాడిలో, వేయించిన బార్లీ, మిరియాలు, జీలకర్ర వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. తరువాత, రుబ్బిన బార్లీ పొడిని కొల్లు పొడితో కలిపి, బాగా కలిపి, గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయండి. తర్వాత ఆ పొడిని ప్రతి ఉదయం గంజి కోసం వాడండి. ఈ బార్లీ గంజిని తయారు చేయడానికి, ఒక కుండలో 2 కప్పుల నీరు పోసి, స్టవ్ మీద ఉంచి, నీటిని వేడి చేయండి. నీరు వేడెక్కిన తర్వాత, దానికి 2 టేబుల్ స్పూన్ల గ్రౌండ్ బార్లీ పౌడర్ వేసి నిరంతరం ఉండండి. లి తర్వాత, మీకు ఉప్పు మరియు వెల్లుల్లి రుచి నచ్చితే, 2 వెల్లుల్లి రెబ్బలు నలిపి, అది కాస్త చిక్కబడే వరకు కదిలించండి. లి గంజి కాస్త చిక్కగా అయిన తర్వాత, దాన్ని తీసేస్తే రుచికరమైన బార్లీ గంజి రెడీ. దీనిని ప్రతిరోజూ తాగితే నెలలో కచ్చితంగా నాలుగు కిలోల బరువు తగ్గుతారు.

## సౌతిండియా స్పెషల్ క్యాబేజీ వడ..



క్యాబేజీ వడ అనేది దక్షిణ భారతదేశంలో పాపులర్ స్నాక్. ఇది రుచికరమైనది మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. క్యాబేజీ, పప్పు, సుగంధ ద్రవ్యాల కలయికతో చేసే ఈ వడలు తేలికపాటిగా, కరకరలాడుతూ ఉంటాయి. క్యాబేజీ వడను టీ లేదా కాఫీతో కలిపి తింటే చాలా బాగుంటుంది. ఇంట్లోనే ఈజీగా క్యాబేజీ వడ తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇక్కడ చూడండి.

క్యాబేజీ వడ తయారీకి కావలసిన పదార్థాలు నూనె - డీప్ ఫ్రై కోసం ఉప్పు - రుచికి సరిపడా శెనగపప్పు - 1 కప్పు కరివేపాకు - 1 రెమ్మ జీలకర్ర - 1/2 టీస్పూన్ సోంపు - 1/2 టీస్పూన్ మినపప్పు - 1/2 కప్పు క్యాబేజీ తురుము - 2 కప్పులు ఇంగువ - చిటికెడు పచ్చిమిర్చి - 2-3 అల్లం - 1 అంగుళం కొత్తిమీర - 2 టేబుల్ స్పూన్లు.

క్యాబేజీ వడ తయారీ విధానం -ముందుగా శనగపప్పు, మినపప్పును శుభ్రంగా కడిగి 4-5 గంటలు నీటిలో నానబెట్టాలి. -నానిన పప్పులోని నీటిని పూర్తిగా వడగట్టి మిక్సీ జార్‌లో వేసుకోవాలి. కొద్దిగా నీరు పోసి మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా గ్రైండ్ చేసుకోవాలి. -రుబ్బిన పిండిని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో క్యాబేజీ తురుము, తరిగిన పచ్చిమిర్చి, అల్లం, కొత్తిమీర, కరివేపాకు, జీలకర్ర, సోంపు, ఇంగువ వేసి బాగా కలపాలి.

-చివరగా రుచికి సరిపడా ఉప్పు వేసి మరొకసారి బాగా కలపాలి. పిండి కొంచెం గట్టిగా ఉండాలి, అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు..ఇది వడలు మరింత కరకరలాడటానికి సహాయపడుతుంది. -ఇప్పుడు డీప్ ఫ్రై కోసం స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చేయాలి. నూనె వేడెక్కిన తర్వాత కొద్దిగా పిండిని తీసుకుని అరచేతిలో చిన్న ఉండలా చేసి మధ్యలో చిన్న రంధ్రం చేయాలి..ఇది వడ సమానంగా వేగడానికి సహాయపడుతుంది. -తయారుచేసిన వడలను వేడి నూనెలో వేసి మీడియం మంటపై రెండు వైపులా బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. -వేయించిన వడలను ఆయిల్ వడగట్టడానికి ఒక ప్లేట్‌లోకి తీసుకోవాలి. అంతే వేడి వేడి క్యాబేజీ వడలు రెడీ. చట్నీ లేదా సాస్ తో వీటిని తింటే బాగుంటుంది.

క్యాబేజీ వడ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు క్యాబేజీ వడ రుచికరమైన స్నాక్‌గా మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో ఉపయోగించే క్యాబేజీ, పప్పులు పోషకాలతో నిండి ఉంటాయి. వాటి వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఇక్కడ చూడండి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది క్యాబేజీలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఫైబర్ మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది, ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. పప్పులలో కూడా ఫైబర్ ఉండటం వల్ల ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది క్యాబేజీలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది,వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది క్యాబేజీలో ఉండే ఫైబర్,పొటాషియం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. బరువు నిర్వహణకు సహాయపడుతుంది క్యాబేజీలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఇది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి మంచి ఆహారం. ఫైబర్ కడుపు నిండినట్లుగా ఉంచుతుంది, దీనివల్ల ఎక్కువ ఆహారం తీసుకోవాలనే కోరిక తగ్గుతుంది.

యాంటీఆక్సిడెంట్ లక్షణాలు క్యాబేజీలో సల్ఫోరాఫేన్, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేస్తాయి. ఫ్రీ రాడికల్స్ కణాలను దెబ్బతీస్తాయి, దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. యాంటీఆక్సిడెంట్లు ఈ నష్టం నుండి శరీరాన్ని రక్షిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది పప్పులలో ఉండే కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించడంలో సహాయపడతాయి. క్యాబేజీలో కూడా తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.

# సినిమా న్యూస్



## వైట్ ఫ్రాక్ లో ఏంజెల్ లా మనసు దోచుకుంటున్న అమైరా!



అమైరా దస్తూర్..ఈ హీరోయిన్ కి సౌత్ ఇండస్ట్రీలో ఎక్కువగా గుర్తింపు లేకపోయినప్పటికీ బాలీవుడ్ లో మాత్రం మంచి పాపులారిటీ సంపాదించుకుంది. అంతేకాదు సోషల్ మీడియాలో ఎప్పుడు ఏదో ఒక పోస్ట్ పెట్టి సోషల్ మీడియా సెలబ్రిటీగా మారిపోయింది. అయితే అలాంటి అమైరా దస్తూర్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు కుర్రకారుకి మత్తెక్కిపోతోంది. తాజాగా అమైరా దస్తూర్ వైట్ కలర్ డ్రెస్ లో ఉన్న కొన్ని ఫోటోలను తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. ఈ వైట్ కలర్ డ్రెస్ లో అమైరా దస్తూర్ అందాలకు చాలామంది ఫిదా అవుతున్నారు. తెలుపు రంగు డ్రెస్ లో పాలమీగడలాంటి అందంతో అమైరా దస్తూర్ అదుర్స్ అంటూ చాలామంది నెటిజన్స్ ఈ ఫోటోలకి కామెంట్లు పెడుతున్నారు. అంతేకాదు చాలామంది అమైరా దస్తూర్ షేర్ చేసిన ఫోటోలకు లవ్ ఎమోజీలను షేర్ చేస్తూ తెలుపు రంగు డ్రెస్సులో చందమామలా మెరిసిపోతున్నావ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరి కొంతమంది వైట్ ఫ్రాక్ లో ఏంజెల్ లా ఉంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. అమైరా దస్తూర్ ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఫోటోలు షేర్ చేయడమే కాకుండా ఆ ఫోటోలకు "స్త్రీతత్వం వికసించడం" అనే క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం అమైరా దస్తూర్ ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. అమైరా దస్తూర్ సినిమాలు,పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. మోడలింగ్ ద్వారా సినిమాల్లోకి వచ్చిన అమైరా దస్తూర్ బాలీవుడ్లో 2013 లో వచ్చిన 'ఇసాక్' అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది.ఆ తర్వాత తమిళంలో వచ్చిన అనేగన్ అనే సినిమాతో తమిళ ప్రేక్షకులకు కూడా దగ్గరైపోయింది. ఈ సినిమా తెలుగులో అనేకుడు అనే పేరుతో విడుదలైంది.అలా మిస్టర్.ఎక్స్, కుంగ్ ఫు యోగ, కాలకండి, రాజ్మా చావల్ , జడ్జిమెంటల్ హై క్యా, మేడ్ ఇన్ చైనా, ప్రస్థానం, కోయీ జానే నా వంటి హిందీ సినిమాల ద్వారా బాలీవుడ్ లో ఫేమస్ అయింది. అలాగే తెలుగులో మనసుకు నచ్చింది, రాజుగాడు వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరయ్యింది. చివరిగా అమైరా దస్తూర్ తమిళంలో బఘీర అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కేవలం సినిమాలు మాత్రమే కాకుండా, ది ట్రిప్ -2,తాండవ్, డోంగ్రి టు దుబాయ్ వంటి వెబ్ సిరీస్ లలో కూడా నటించింది.అలా సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూనే మరోపక్క సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఇంటర్ నెట్ లో కూడా యాక్టివ్ గా ఉంటుంది.

## ట్రోలర్స్ కి రష్మిక కౌంటర్.. ఇప్పుడైనా?



రష్మిక మందన్న.. కన్నడ ముద్దుగుమ్మ అయినప్పటికీ టాలీవుడ్ లో సత్తా చాటి నేడు పాన్ ఇండియా హీరోయిన్గా చలామణి అవుతోంది. అది తక్కువ సమయంలోనే నాలుగు వేల కోట్లకు పైగా కలెక్షన్స్ బాక్స్ ఆఫీస్ వద్ద రాబట్టి.. స్టార్ హీరోలను సైతం ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఏ ఒక్క హీరోకి సాధ్యం కానీ అతి కష్టమైన రికార్డులను బ్రేక్ చేసి అందరి చేత ప్రశంసలు అందుకుంది రష్మిక.. తన నటనతోనే కాదు అందంతో ఆకట్టుకుంటూ నేషనల్ క్రష్ గా పేరు సొంతం చేసుకుంది. ఇకపోతే ఒకవైపు సినిమాలు మరొకవైపు సోషల్ మీడియాలో బిజీబిజీగా గడిపేస్తున్న ఈమె.. తన ఫోటోలను మార్ఫింగ్ చేయడం పై ఎప్పటికప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మరొకసారి ఏఐ దుర్వినియోగంపై ఒక సుదీర్ఘ నోటు పంచుకుంది. ఎక్స్ వేదికగా రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ వైరల్ అవ్వడమే కాకుండా ఏఐని దుర్వినియోగం చేస్తూ తన ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వదిలిన వారికి గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. అధునాతన టెక్నాలజీ రోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ టెక్నాలజీ మనిషికి ఉపయోగపడాలి కాని దుర్వినియోగం కాకూడదు. అయితే కొంతమంది ఈ ఏఐ రంగంలో అద్భుతాలు సృష్టిస్తుంటే మరికొంతమంది దీనిని తప్పు దోవలో ఉపయోగిస్తూ అటు సెలబ్రిటీలకు ఇటు సామాన్యులకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై ఎంతోమంది సోషల్ మీడియా వేదికగా స్పందించడమే కాకుండా సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడం లేదా కోర్టును ఆశ్రయించడం లాంటివి చేశారు. అయితే ఇప్పుడు తాజాగా దీనిపై రష్మిక స్పందించింది. రష్మిక తన ఎక్స్ ఖాతా ద్వారా.."మహిళలను లక్ష్యంగా చేసుకొని ఏఐని ఉపయోగిస్తూ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తుండడం కొంతమంది వ్యక్తులలో నైతిక క్షీణతను సూచిస్తోంది. నిజానికి ఇంటర్నెట్ ప్రతిబింబం లాంటిది కాదని గుర్తుపెట్టుకోవాలి. ఏదైనా వక్రీకరించగలిగే కాన్వాస్ ఇది. గౌరవప్రదమైన మెరుగైన సమాజం కోసం మాత్రమే ఏఐ ను వినియోగిద్దాం. నిర్లక్ష్యాన్ని వదిలిపెట్టి బాధ్యతగా వ్యవహరిద్దాము. ఇక నిజాన్ని తయారు చేయగలిగినప్పుడే విచక్షణే మనకు గొప్ప రక్షణగా మారుతుంది" అంటూ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించే వారిని ఉద్దేశిస్తూ రష్మిక ఈ పోస్ట్ పెట్టింది. ముఖ్యంగా ఇటువంటి వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా ఏఐ ను తప్పుదోవ పట్టిస్తూ వ్యక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని.. మనుషుల్లాగా ప్రవర్తించని వారిని కఠినంగా శిక్షించాలి అంటూ డిమాండ్ చేసింది రష్మిక. ప్రస్తుతం రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.


## స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే






బాలీవుడ్ లోనే కాకుండా ప్రస్తుతం అన్ని సినిమా ఇండస్ట్రీలో కూడా తృప్తి డిమ్రి గురించి ప్రముఖంగా వినిపిస్తోంది. రణబీర్ కపూర్ హీరోగా నటించిన యానిమల్ సినిమాలు ఈమె పోషించిన పాత్ర చిన్నదే అయినప్పటికీ చాలా పెద్ద ఇంపాక్ట్ క్రియేట్ చేసింది అనే విషయం అందరికీ తెలిసిందే. యానిమల్ సినిమా తర్వాత తృప్తి డిమ్రి ఏకంగా 10 సినిమాలను చేసింది. అందులో ఎక్కువ శాతం గ్లామర్ రోల్స్ ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆమె క్రేజీ ఎప్పటికప్పుడు పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఈమె ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి గంగా దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే స్పిరిట్ సినిమా షూటింగ్ కార్యక్రమాలు లాంచనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై సినిమాను ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా ప్రారంభం కావడంతో తృప్తి డిమ్రి కూడా సంతోషం వ్యక్తం చేసింది. వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉండే తృప్తి డిమ్రి మరోవైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్గా అభిమానులతో టచ్ లో ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన ఫోటోలను షేర్ చేయడం మాత్రమే కాకుండా తన రొటీన్ లైఫ్ ఫోటోలను వీడియోలను అభిమానులతో పంచుకోవడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా తన ఎనర్జీ బూస్టర్ అంటూ ఒక చిన్న వీడియోని షేర్ చేసింది. మనలో చాలా మందికి అలసటగా ఉన్నప్పుడు టీ తాగడం అలవాటుగా ఉంటుంది. టీ తాగితే చాలా వరకు రిఫ్రెషన్ అయినట్లుగా అనిపిస్తుంది. మనలో చాలా మంది టీ తాగడం ద్వారా తిరిగి ఎనర్జీ పొందినట్లు ఫీల్ పొందుతారు. హీరోయిన్ తృప్తి కూడా తన ఎనర్జీ బూస్టర్ చాయ్ బిస్కెట్ అంటూ ఈ వీడియో ద్వారా చెప్పకనే చెప్పింది. చాయ్ బిస్కెట్ ఎంతో ఇష్టంగా తింటాను అంటూ తృప్తి తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇంస్టాగ్రామ్ ద్వారా వీడియోను షేర్ చేసి అభిమానులతో పంచుకుంది. షూటింగ్ గ్యాప్ లో తృప్తి ఇలా చాయ్ బిస్కెట్ తింటూ తిరిగి ఎనర్జీని సొంతం చేసుకుని షూటింగ్లో పాల్గొంటున్నట్లుగా ఈ వీడియోని చూస్తే అర్థమవుతుంది. చాలామంది స్టార్స్ కి కూడా కాఫీ లేదా టీ ఎనర్జీ బూస్టర్ గా పనిచేస్తుందని అంటారు. 2017లో హిందీ చిత్రం పోస్టర్ బాయ్స్ తో బాలీవుడ్ లో అడుగుపెట్టిన తృప్తి ఆశించిన స్థాయిలో గుర్తింపుని సొంతం చేసుకోలేక పోయింది. ఆ వెంటనే లైలా మజ్ను సినిమాతో 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది. ఆ సినిమా కూడా పెద్దగా గుర్తింపుని తెచ్చి పెట్టలేదు. ఒకవైపు సినిమాల్లో నటిస్తూ మరోవైపు వెబ్ సిరీస్లో నటించడం ద్వారా ఇండస్ట్రీలో కొనసాగాలని ఈమె భావించింది. ఆ సమయంలో వచ్చిన యానిమల్ సినిమా అవకాశం ఈమె కెరియర్ మలుపు తిప్పింది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ కి జోడిగా నటించడంతో ఒకసారిగా అందరిదృష్టినిఆకర్షించింది. పైగా సినిమాలో ఎక్కువగా రొమాంటిక్‌సీన్స్ ఉన్నకారణంగాయూత్ దృష్టిని ఆకర్షించడంలో ఈ అమ్మడు సక్సెస్ అయింది. అందువల్లే బాలీవుడ్ నుంచి ఈమెకి వరసగా ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీ నుంచి కూడా ఈమెకి సినిమా అవకాశాలు వస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. స్పిరిట్ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈమె మరిన్ని సినిమాలు చేస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. స్పిరిట్ సినిమా కోసం ఈమె భారీ పారితోషికం అందుకుంటున్నట్లు సమాచారం అందుతుంది.

## పూజాహెగ్డే నెక్ట్స్ ప్లాన్స్ ఏంటి..?



బుట్ట బొమ్మ పూజా హెగ్దే సౌత్ కెరీర్ అంతంత మాత్రంగానే ఉంది. తమిళ్ లో కాస్త పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అమ్మడికి ఛాన్స్ లు లేక కాస్త ఇబ్బంది పడుతుంది. ప్రభాస్ తో రాధే శ్యాం చేసిన ఈ అమ్మడు నెక్ట్స్ మహేష్ గుంటూరు కారం లో ఛాన్స్ వచ్చినట్టే వచ్చి చేజార్చుకుంది. ఆ తర్వాత పూజా హెగ్దేకి తెలుగులో ఒక్క మూవీ కూడా పడలేదు. నాగ చైతన్య, నాని సినిమాల్లో ఛాన్స్ అంటూ వార్తలు రావడమే కానీ అందులో ఏ ఒక్కటి నిజం కాలేదు. ఐతే తమిళ్ లో ఆల్రెడీ జన నాయగన్ లో నటిస్తున్న పూజా హెగ్దే నెక్ట్స్ కాంచనా 4లో కూడా ఉందని తెలుస్తుంది. ఇదే కాకుండా మరో సినిమా డిస్కషన్ లో ఉందట. హిందీలో కూడా ఒక ప్రాజెక్ట్ చేస్తుంది పూజా బేబ్. ఎటొచ్చి అమ్మడికి తెలుగులోనే సరైన ఛాన్స్ లు లేకుండా అవుతున్నాయి. పూజా హెగ్దే దుల్కర్ సల్మాన్ కాంబినేషన్ లో ఒక సినిమా వస్తుంది. ఆ సినిమాతో అమ్మడి కొద్దిపాటి గ్యాప్ తర్వాత తెలుగు ఎంట్రీ ఇస్తుంది. బుట్ట బొమ్మని తెలుగు మేకర్స్ ఎందుకు పట్టించుకోవట్లేదు అన్నది తెలియదు కానీ ఆమె ఉంటే సినిమాలో గ్లామర్ షోకి డౌట్ పడాల్సిన అవసరం లేదు. ఇక పూజా బేబీ ఫ్యాన్స్ కి కావాల్సినంత హాట్ స్టఫ్ ఇస్తుంది. కెరీర్ లో ఇప్పటివరకు గ్లామర్ పరంగా తన మార్క్ చూపిస్తూ వచ్చిన పూజా హెగ్దే ఇక మీదట గ్లామర్ ఒక్కటే కాదు తన యాక్టింగ్ టాలెంట్ కూడా చూపించాలని ఫిక్స్ అయ్యింది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com